విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 23 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 23 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## అమెరికాకు షాకిచ్చిన భారత్..



### ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు తాత్కాలికంగా బ్రేక్

- 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం
- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాషింగ్టన్ పర్యటన రద్దు

న్యూఢిల్లీ,
అగ్రరాజ్యం అమెరికా కు భారత్ షాకిచ్చింది. అమెరికాతో కీలకమైన ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు భారత్ తాత్కాలికంగా బ్రేకులు వేసింది. భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. భారత్ తాజాగా తీసుకున్న

-మిగతా 3 లో

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

### భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు





వాషింగ్టన్,
భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్– అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని

-మిగతా 3 లో



## బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

### ఓట్ల దొంగతనానికి ఈసీ సహకారం

- తన ఆరోపణలపై ఈసీ ఎందుకు మౌనం
- వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి
- బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

బెంగళూరు,
ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని

-మిగతా 3 లో



## దేశంలో టాప్-10 సురక్షిత నగరాలు ఇవే.

- హైదరాబాద్‌కు దక్కని చోటు..!

న్యూఢిల్లీ,
నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తం గా ఉన్న సురక్షిత నగరాలు, దేశాలు-2025 జాబితాను విడుదల చేసింది. అందులో భారత్ కు చెందిన 10 నగరాలు కూడా ఉన్నాయి. భారతదేశానికి చెందిన సురక్షిత నగరాల్లో కర్ణాటక లోని మంగళూరు తొలి స్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీ అట్టడుగున ఉంది. గుజరాత్‌లోని వడోదర, అహ్మదాబాద్, సూరత్ నగరాలకు కూడా టాప్-10 ఈ జాబితాలో స్థానం దక్కింది. కానీ హైదరాబాద్ నగరానికి టాప్-10 జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఇక ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన

-మిగతా 3 లో




## అప్రమత్తంగా ఉండాలి

- భారీవర్షాలతో నగరంలో ఇక్కట్లు
- అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం
- పొంగిప్రవహిస్తున్న మూసీ నది
- వాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు

హైదరాబాద్,
హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

-మిగతా 3 లో




## కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- ప్రతి పథకం వెనకా కమీషన్ల బాగోతం
- ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం
- బీఆర్ఎస్ ఎదురు దాడితో తప్పించుకునే ఎత్తుగడ
- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు

హనుమకొండ,
గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమీషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో

-మిగతా 3 లో

## దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకుందాం



- పుతిన్‌తో ఫోన్ సంభాషణలో మోడీ..!

న్యూఢిల్లీ,
రష్యాతో చమురు ఒప్పందం.. దౌత్య సంబంధాల పటిష్టంపై ప్రధాని నరేంద్ర మోడీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌సుంకాల మోతకు భయపడేది లేదంటున్న మోడీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ను రష్యాకు పంపించారు. శుక్రవారం ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యం విషయంలో భారత్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన ఎక్స్ ద్వారా తెలియజేశారు.ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం

-మిగతా 3 లో




## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

- బండి సంజయ్‌కు కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్,
ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే నిరూపించాలని సంజయ్‌కు సవాల్ విసిరారు. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే లీగల్ నోటీ-సులు పంపుతానని హెచ్చరించారు.ఇంటెలిజెన్స్ విభాగంపై ఆయనకు కనీస పరిజ్ఞానం లేదని, కేంద్ర హోంశాఖ

-మిగతా 3 లో

## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల



- వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్
- ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కేసీఆర్ ఖాతాలోకి
- భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు
- అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది
- ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే
- సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్
- సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్

హైదరాబాద్,
ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని

-మిగతా 3 లో

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

### సీఎస్‌ను కోరిన హరీష్ రావు



హైదరాబాద్,
కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన పూర్తి నివేదికను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు. శుక్రవారం ఆయన సచివాలయానికి వెళ్లి సీఎస్ రామకృష్ణరావును కలిశారు. జస్టిస్ ఘోష్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను ఇవ్వాలని కోరుతూ.. కేసీఆర్, హరీష్ రావు పేరుతో వేర్వేరు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వినతిపత్రాలు ఇచ్చినట్లు- రశీదులు తీసుకున్నారు.

-మిగతా 3 లో

# రాష్ట్ర విద్యా విధానాన్ని ప్రవేశపెట్టిన స్టాలిన్



**చెన్నై**

రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తమిళనాడు రాష్ట్ర విద్యా విధానం-పాఠశాల విద్యను ప్రవేశపెట్టారు. తమిళం, మరియు ఇంగ్లీషు బోధించాలనే ద్విభాషా విధానాన్ని పునరుద్ఘాటించారు. చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో స్టాలిన్ రాష్ట్ర విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. బట్టీపట్టడానికి బదులుగా, విద్యార్థులు ఆలోచించడానికి, పనిచేయడానికి తోడ్పడటమే ఈ పాలసీ ఉద్దేశ్యమనిస్టాలిన్ పేర్కొన్నారు. విద్యార్థులను సృజనాత్మకంగా తీర్చి దిద్దడం, విద్యను శారీరక్ష శిక్షణతో అనుసంధానించడం మరియు తమిళ భాష ప్రాముఖ్యతను స్పష్టం చేయడం ఈ పాలసీ లక్ష్యమని అన్నారు. ఈ ఏడాది 12వతరగతి పరీక్షలు పూర్తి చేసిన వారిలో సుమారు 72శాతం మంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, భవిష్యత్తులో ఈ సంఖ్య అధికంగా ఉంటుందని, 100శాతం సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యను తిరిగి రాష్ట్ర జాబితాలోకి తీసుకురావాలనే తమిళనాడు ప్రభుత్వ వైఖరిని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పునరుద్ఘాటించారు. జస్టిస్ డి. మురుగేశన్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ప్రత్యేక రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించారు. ఈ కమిటీలో విద్యావేత్తలు, క్రీడలు, సంగతం వంటి రంగాలకు చెందిన నిపుణులు ఉన్నారు. త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేస్తూ జాతీయ విద్యావిధానం అమలు చేయాలని కేంద్రం పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.

# భారత్ నుండి ఆర్డర్‌లను నిలిపివేసిన అమెజాన్, వాల్‌మార్ట్ సంస్థలు


**వాషింగ్టన్**




భారత్‌పై ట్రంప్ సుంకాల రెట్టింపు ప్రకటన తర్వాత అమెజాన్, వాల్‌మార్ట్, టార్గెట్, గ్యాప్‌వంటి ప్రధాన సంస్థలు ఆ దేశం నుండి ఆర్డర్‌లను నిలిపివేసినట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం ప్రకటించాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతీయ వస్తువులపై 50శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తదుపరి నోటీసు వచ్చే వరకు వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్తతులను నిలిపివేయాలని కోరుతూ అమెరికా సంస్థలు భారత ఎగుమతిదారులకు లేఖలు, మెయిల్స్ పంపినట్లు తెలిపాయి. అదనపు సుంకాల భారాన్ని భారత కొనుగోలుదారులు చెల్లించాలా లేదా ఎగుమతి సంస్థలు చెల్లించాలా అన్న అంశంపై స్పష్టత రావాల్సి వుందని పేర్కొన్నాయి. అధిక సుంకాల ఖర్చులను 30శాతం నుండి 35 శాతం వరకు పెంచవచ్చని, దీంతో ఆర్డర్లు 40శాతం నుండి 50శాతం తగ్గే అవకాశం ఉందని, సుమారు 4-5 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లవచ్చని తెలిపాయి. భారత్‌లో వెల్స్పన్ లివింగ్, గోకల్దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండో కౌంట్ మరియు ట్రైడెంట్ వంటి ప్రధాన ఎగుమతిదారు సంస్థలు అమెరికా అమ్మకాలతో 40 శాతం నుండి 70శాతం వరకు లాభాలను ఆర్జిస్తున్నాయి. సుంకాల పెంపుతో అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారతీయ దుస్తులు, ఫ్యాషన్ ఉత్పతులకు అమెరికా అతిపెద్ద దిగుమతిదారుగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుండి 36.61 బిలియన్ డాలర్ల ఎగుమతులు వెళ్లగా, వాటిలో 28శాతం అమెరికాకే వెళ్లాయి. బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలపై అమెరికా 20శాతం మాత్రమే సుంకాలు విధించడంతో .. ఈ ఉత్పత్తుల కోసం ప్రత్యామ్నాయాన్ని ఎంచుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# ట్రంప్‌కు నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వండి

**- కంబోడియా ప్రధాని**



**న్యూఢిల్లీ**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి పురస్కారాన్ని ఇవ్వాలని కంబోడియా ప్రధాని హున్ మానెట్ డిమాండ్ చేశారు. తన ఫేస్‌బుక్ పోస్టులో ఆయన ఈ ప్రకటన చేశారు. థాయిల్యాండ్‌తో సరిహద్దు సమస్యను పరిష్కరించడంతో అసాధారణ రాజనీతిని ట్రంప్ ప్రదర్శించినట్లు హున్ తన స్టేట్మెంట్‌లో తెలిపారు. శాంతి బహుమతిని ట్రంప్‌కు అందజేయాలంటూ నార్వే నోబెల్ కమిటీకి లేఖ రాశారు. కొన్ని దేశాల్లో ఉన్న ఉద్రిక్తతలను ట్రంప్ పరిష్కరించినట్లు ఆ లేఖలో ఆయన తెలిపారు. ట్రంప్ జోక్యం వల్లే తీవ్ర సంక్షోభం నుంచి తప్పించుకున్నామని, ప్రాణ నష్టం జరగకుండా చేశాడని, శాంతి స్థాపనకు ప్రయత్నించారని కంబోడియా నేత తెలిపారు.థాయిల్యాండ్, కంబోడియా దేశాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనను ట్రంప్ తొలగించారని, జూలై 26వ తేదీన ఆయన చర్చలు జరిపినట్లు చెప్పారు. ట్రంప్ జోక్యం వల్లే జూలై 28వ తేదీన రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్నారు. థాయ్, కంబోడియా మధ్య జరిగిన ఘర్షణలో సుమారు 43 మంది మరణించారు. మూడు లక్షల మంది నిరాశ్రయులయ్యారు. థాయ్‌కి చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలు.. కంబోడియాలో ఉన్న శివాలయాలను టార్గెట్ చేస్తూ బాంబులు వేసింది. అయిదు రోజుల పాటు ఆ రెండు దేశాల మధ్య ఘర్షణాత్మక వాతావరణ నెలకొన్నది.

# రాహుల్‌గాంధీ వర్సెస్

## కర్ణాటకలో హీటెక్కిన రాజకీయం

**న్యూఢిల్లీ**

పొరుగు రాష్ట్రం కర్ణాటక లో రాజకీయ వాతావరణం శుక్రవారం ఒక్కసారిగా హీటెక్కింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని మహదేవ్‌పుర , రాజాజీనగర్ లో ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బెంగళూరులోని ఫ్రీడమ్ పార్కు లో అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు దిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ప్రతిదాడికి దిగింది. దాంతో కర్ణాటకలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.కాంగ్రెస్ పార్టీ ఫ్రీడమ్ పార్కులో ఆందోళన మొదలుపెట్టడానికి కొన్ని గంటల ముందు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి 13 ప్రశ్నలు సంధిస్తూ బీజేపీ సోషల్ మీడియాలో ఒక ప్రకటన చేసింది. తెలంగాణ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ కర్ణాటకకు చెందిన మహర్షి వాల్మీకి కార్పోరేషన్‌కు సంబంధించిన రూ.187 కోట్లను దుర్వినియోగం చేసిందని బీజేపీ విమర్శించింది.మహర్షి వాల్మీకి స్కీమ్ నిధులు కర్ణాటకలోని షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారి సంక్షేమం కోసం కేటాయించబడ్డాయని, ఆ నిధులను కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం మళ్లించిందని బీజేపీ ఆరోపించింది. ఈడీ పరిశీలనలో ఈ విషయం రుజువైందని తెలిపింది. ఈ అంశానికి సంబంధించి మంత్రి బీ నాగేంద్రతో రాజీనామా చేయించడం తప్ప మరెలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ విమర్శించింది.షెడ్యూల్డ్ తెగల వారికి సంబంధించిన సంక్షేమ నిధులను దారిమళ్లించినందుకు నువ్వు వారికి క్షమాపణ చెబుతావా..? అని రాహుల్‌గాంధీని బీజేపీ ప్రశ్నించింది. ఈ అంశానికి సంబంధించి రాహుల్‌గాంధీకి బీజేపీ మొత్తం 13 ప్రశ్నలు సంధించింది. వాటన్నింటికి కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేసింది.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

**రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ**
**తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ**

**మాస్కో,**


గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది.



ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ- కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు.

# ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించింది ట్రంపే

**అమెరికా విదేశాంగ మంత్రి**



**న్యూఢిల్లీ**

ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో.. ఆ అంశంలోకి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నేరుగా ప్రవేశించారని, ఆయనే స్వయంగా జోక్యం చేసుకుని రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకునేలా చేశారని విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ఓ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఇటీవల ఇండో, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో..ఆ ఉద్రిక్తతలకు తానే బ్రేక్ వేసినట్లు ట్రంప్ పదేపదే వెల్లడించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలను సమర్థిస్తూ అమెరికా మంత్రి రూబియో కూడా మాట్లాడారు. శాంతి స్థాపనకు ట్రంప్ పట్టుదలతో ఉన్నారని, ఇండో, పాక్ యుద్ధ వాతావరణంలోకి తాము నేరుగా జోక్యం చేసుకున్నామని, శాంతి ఏర్పడే విధంగా ట్రంప్ ప్రయత్నాలు చేసినట్లు రూబియో వెల్లడించారు.ఇండియా, పాకిస్థాన్ మధ్య ఉన్న ఉద్రిక్తతలు తగ్గే రీతిలో చర్యలు చేపట్టినట్లు ట్రంప్ మే 10వ తేదీ నుంచి పదేపదే చెప్పారు. ఒకవేళ ఆ రెండు దేశాలు యుద్ధాన్ని ఆపితే అప్పుడు వాటితో తాము గరిష్ట స్థాయిలో వాణిజ్యం చేయనున్నట్లు తెలిపారు. కానీ పాకిస్థాన్‌తో నిర్వహించిన డీజీఎంవో సైనిక చర్చల తర్వాతే రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు బ్రేక్ పడినట్లు ఇండియా చెబుతున్న విషయం తెలిసిందే. యుద్ధ సంక్షోభాల నుంచి అనేక దేశాలను ట్రంప్ రక్షించినట్లు రూబియో ఈ సందర్భంగా గుర్తు చేశారు. కంబోడియా-థాయిల్యాండ్, అజర్‌బైజాన్-అర్మేనియా, డీఆర్సీ కాంగో-రువాండలో ఉన్న సంక్షోభాలను ట్రంప్ పరిష్కరించినట్లు రూబియో చెప్పారు.

# షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

**-స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి**



**న్యూఢిల్లీ,**

ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు- తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ-అయ్యారు. తాజాగా మోడీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బీజేపీకి తొత్తుగా ఎన్నికల సంఘం

(మొదటి తరువాయి)

రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# అప్రమత్తంగా ఉండాలి

(మొదటి తరువాయి)

ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

(మొదటి తరువాయి)

విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి తరువాయి)

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

## అమెరికాకు షాకిచ్చిన భారత్..

(మొదటి తరువాయి)

అనూహ్య నిర్ణయంతో సుమారు 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30 వేల కోట్లు) విలువైన రక్షణ ఒప్పందాలు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఇందులో భారత సైన్యం కోసం స్ట్రైకర్ యుద్ధ వాహనాలు, జావెలిన్ యాంటీ-ట్యాంక్ క్షిపణులతోపాటు, నౌకాదళం కోసం ఆరు బోయింగ్ పీ-8 I గూఢచార విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాలు కూడా ఉన్నాయి.ఈ ఒప్పందాలను ఖరారు చేసేందుకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్‌లో పర్యటించాల్సి ఉండగా తాజా నిర్ణయంతో ఆ పర్యటన రద్దయినట్టు సమాచారం. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌తో యుద్ధానికి భారత్ ఆర్థికంగా పరోక్షంగా సహకరిస్తోందని ఆగస్టు 6న డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. దాన్ని కారణంగా చూపుతూ భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారు. దాంతో మొత్తం సుంకాలు 50 శాతానికి చేరాయి.అయితే ట్రంప్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఐరోపా దేశాలు కూడా తమ ప్రయోజనాల కోసం రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నాయని, తమను మాత్రమే అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించింది. అమెరికా గనుక రష్యాలా సమాన ధరకు చమురును సరఫరా చేస్తే, రష్యా నుంచి దిగుమతులు తగ్గించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ తెలిపింది. ట్రంప్ బెదిరింపు ధోరణి, దేశంలో పెరుగుతున్న అమెరికా వ్యతిరేక జాతీయవాదం కారణంగా ప్రధాని మోదీకి ఈ విషయంలో రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టంగా మారిందని, అందుకే తాజా నిర్ణయం తీసుకున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు.అయితే ప్రస్తుతానికి ఇరుదేశాల మధ్య రక్షణ భాగస్వామ్యం, నిఘా సమాచార మార్పిడి, సంయుక్త సైనిక విన్యాసాలు యథావిధిగా కొనసాగుతున్నాయని భారత అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉన్న భారత్.. ప్రధానంగా రష్యాపై ఆధారపడినా ఇటీవలి కాలంలో ఫ్రాన్స్, ఇజ్రాయెల్, అమెరికా నుంచి కొనుగోళ్లను పెంచింది.

## మాటల్లేవు..మాట్లాడుకోవడాలు లేవు

(మొదటి తరువాయి)

తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

## దేశంలో టాప్-10 సురక్షిత నగరాలు ఇవే.

(మొదటి తరువాయి)

దేశాల జాబితాలో భారత్ 67వ స్థానంలో నిలిచింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ 55.8 స్కోర్‌ను సాధించింది. దేశంలో టాప్-10 నగరాలు వరుసగా మంగళూరు, వడోదర, అహ్మదాబాద్, సూరత్, జైపూర్, నవీ ముంబై, తిరువనంతపురం, చెన్నై, పుణె, చండీగఢ్ ఉన్నాయి

## దౌత్య సంబంధాలను పటిష్టం చేసుకుందాం

(మొదటి తరువాయి)

నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోడీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం.అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోడీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోడీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

## చౌకబారు విమర్శలపై క్షమాపణలు చెప్పాలి

(మొదటి తరువాయి)

సహాయమంత్రిగా పని చేస్తున్నప్పటికీ.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడం విచారకరమని అన్నారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇంటెలిజెన్స్ విభాగం ఎలా పని చేస్తుందో సంజయ్ అర్థం చేసుకోలేరు. నిర్లక్ష్యంతో ఆయన చేసిన ప్రకటనలు హద్దు మీరాయి. చౌకబారు ఆరోపణలతో ఆయన మరింత దిగజారారు. రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని విమర్శించారు.

## కాళేశ్వరం నివేదిక ఇవ్వండి

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు విజ్ఞప్తిని పరిశీలించి చెబుతామని సీఎస్ చెప్పినట్లు- సమాచారం. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు హరీష్ రావు వెంట ఉన్నారు.

## సంపాదకీయం

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు.

ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉంది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతంలో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూ జరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చింది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది.

మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# నేడు రక్షా బంధన్





**-ప్రేమానుబంధానికి ప్రతీక..**
**- యజ్ఞోపవీతం.. పరమ పవిత్రం..**
**- జిల్లా కేంద్రంలో మార్కండేయ శోభాయాత్రకు సర్వం సిద్ధం**

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

అమ్మ'లోని మొదటి అక్షరం.. 'నాన్న'లోని చివరి అక్షరం.. కలిపితే అన్న.... అమ్మలోని ప్రేమ, నాన్నలోని బాధ్యతలతో సోదరికి భరోసా తోడుగా నిలుస్తాడు. వారి ప్రేమానుబంధానికి, సోదర ప్రేమకు రక్షగా రాఖీ పండుగ నిలుస్తుంది. శ్రావణ పౌర్ణిమ రోజున జరుపుకునే రక్షాబంధన్ రంగురంగు దారాలతో అన్నాచెల్లెళ్లు.. అక్కాతమ్ముళ్ల మధ్య మమతానుబంధానికి ప్రతీకగా భావిస్తారు. ఒకప్పుడు రాఖీ పండుగ ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీకగా మారి జాతీయ పండుగలాగా దేశంలోని అన్ని మారుమూల గ్రామాల్లో సైతం జరుపుకుంటున్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సోదరసోదరీ ఆత్మీయ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను జరుపుకుంటున్న వేళ జిల్లా కేంద్రంలో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శోభాయాత్రను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. నూలు పౌర్ణమి ఉత్సవాలను జరుపుకోనున్నారు. ఇందుకోసం ప్రధాన కూడళ్లను తోరణాలతో అలంకరించారు.

**ఫ రాఖీల కొనుగోళ్ల సందడి...**

కుటుంబంలోని కష్టసుఖాల్లో తోడుండే అన్నదమ్ములే కాకుండా నేస్తాలంతా సోదరులుగా ఆడపడుచులు రాఖీలు కట్టే వేళయింది. శనివారం రాఖీ పండుగ కావడంతో దూరంగా ఉండే సోదరుల ఇళ్లకు ముందే వెళ్లారు. ఈ పండుగ కోసం విభిన్న డిజైన్లలో ఉన్న రాఖీల కొనుగోళ్లతో సిరిసిల్ల మార్కెట్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా సందడిగా మారింది. మార్కెట్లో చిన్నారులకు స్పైడర్‌మ్యాన్, ఛోటా భీమ్, బెన్‌టెన్, డోరెమాన్, జెర్రీ, హనుమాన్ లాంటి వెరైటీ కార్టూన్లు, యువత కోసం ఫ్యాన్సీ స్టోన్స్ రాఖీలు వచ్చాయి. జిల్లా కేంద్రంలో రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు కూడా వెలిశాయి. పశ్చిమ బెంగల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తీసుకవచ్చి అమ్మకాలు సాగిస్తున్నారు. చిరువ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడల్లో సైతం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈసారి రాఖీలు అనేక డిజైన్లలో ఆకట్టుకుంటున్నాయి. రుద్రక్ష, స్టోన్ రాఖీలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలు మార్కెట్లోకి వచ్చాయి. పాతకాలంలో అతిపెద్దగా ఉండే రాఖీలు కట్టుకునే వారు. మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్లో రూ.50 నుంచి రూ.100 విలువచేసే పెద్ద రాఖీలు అమ్మకాలు జరుగుతున్నాయి. చిన్నపిల్లలను ఆకర్షించే విధంగా 10 రూపాయల నుంచి 30 రూపాయల వరకు క్రికెట్, మిక్కిమౌస్, స్పైడర్ మ్యాన్, డిజైన్లలో కూడా రాఖీలు వచ్చాయి. స్టోన్ రాఖీలు రూ 25నుంచి రూ 300ల వరకు లభిస్తున్నాయి. 1 గ్రాముతో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్లో లభిస్తున్నాయి.

**చరిత్రలో రాఖీ నేపధ్యం.....**

క్రీస్తుపూర్వం 326లో అలెగ్జాండర్ భారతదేశంలోని పురుషోత్తముడి రాజ్యంపై దండెత్తాడు.ఆ సమయంలో అలెగ్జాండర్ ప్రేయసి రుక్సానా పురుషోత్తముడికి రక్షాబంధన్ కడుతుంది. ఆ కంకణానికి విలువనిచ్చిన పురుషోత్తముడు యుద్ధంలో చేతికి చిక్కిన అలెగ్జాండర్‌ను ప్రాణాలతో వదిలేస్తాడు. ఆ తరువాత పురుషోత్తముడిని అలెగ్జాండర్ బంధిస్తాడు. ఆ తరువాత సభా భవనంలో పురుషోత్తముడు బెదురులేకుండా ఒక రాజు మరో రాజును ఎలా గౌరవిస్తారో అలాగే అంటూ రుక్సానా కట్టిన రక్షాబంధనంతోనే తాను ప్రాణాలతో ఉన్నానని తెలుసుకున్న అలెగ్జాండర్ పురుషోత్తమున్ని కీర్తించి వదిలేస్తాడు. మరో చారిత్రక కథనం ప్రకారం దేవతలు, రాక్షసుల మధ్య యుద్ధం జరిగినప్పుడు దేవతలకు నిస్సత్తువ ఆవహిస్తుంది. ఇంద్రుని భార్య శశిదేవి బృహస్పతి సలహా మేరకు ఒక రక్షణు ఇంద్రునికి కడుతుంది. ఆ యుద్ధంలో ఇంద్రుడు రాక్షసుల్ని ఓడిస్తాడు. అలా పౌర్ణమి రోజు రక్షగా చేతికి తోరం కట్టుకోవడం ఆచారంగా మారిందని చెప్పుకుంటారు. రాజపుత్రులు దీనికి ఎంతో ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది. మరోవైపు మనుషుల్లో ప్రేమ, ఆప్యాయత, మమతను పెంచడం కోసం గురుదేవ్, రవీంద్రనాథ్‌ఠాగూర్ తన శాంతినికేతన్‌లో రక్షా బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.


**జంధ్యాల పూర్ణిమా....**

శ్రావణ పూర్ణిమనే జంధ్యాల పూర్ణిమ(నూలు పౌర్ణమి)గా జరుపుకుంటారు. యజ్ఞోపవీతాన్ని శ్రావణ పూర్ణిమ రోజు మార్చుకుంటారు. సంవత్సరం మధ్యలో మార్చుకోవల్సిన అవసరం ఉన్నా శ్రావణ పూర్ణిమ నాడు విధిగా నూతన ధారణ చేస్తారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా శనివారం అక్కాచెల్లెళు ,, అన్నదమ్ములకు వారి క్షేమాన్ని కోరుతూ రక్షగా రాఖీ కట్టే పండుగను జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. శ్రావణ పూర్ణిమ రోజు రక్ష కట్టి వారు కోరిన వరాలను పొందే పవిత్ర దినంగా కూడా జరుపుకుంటారు. ఇదే సందర్భంలో ఉపనయం అయిన బ్రహ్మణ, వైశ్య, పద్మశాలీ ఇతర కులాల వారు యజ్ఞోపవీతాలను మార్చుకుంటారు. పాతవాటి స్థానంలో కొత్తవి ధరిస్తారు. నూలు పౌర్ణమి సందర్భంగా పద్మశాలీలు మార్కండేయ స్వామి రథోత్సవాన్ని నిర్వహిస్తారు.

# గాజా సిటీ స్వాధీనానికి ఇజ్రాయెల్ సెక్యూరిటీ క్యాబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

హమాస్ రెబెల్స్ కు, ఇజ్రాయెల్ సైన్యానికి మధ్య దాదాపు 23 నెలలుగా కొనసాగుతున్న యుద్ధం మరో కీలక మలుపు తిరిగింది. గాజా సిటీ ని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం కోసం ఇజ్రాయెల్ రూపొందించిన ప్రణాళికకు ఆ దేశానికి చెందిన భద్రతా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహు కార్యాలయం కూడా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. తాజా పరిణామంతో గాజాలో సైనిక కార్యకలాపాలు మరింత విస్తృతం కానున్నాయి. సెక్యూరిటీ క్యాబినెట్ సమావేశానికి ముందు ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కూడా ప్రధాని నెతన్యాహు ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'మా భద్రతను పటిష్టం చేసుకునేందుకు, హమాస్‌ను పూర్తిగా తొలగించేందుకు, అక్కడి ప్రజలకు స్వేచ్ఛ కల్పించేందుకు గాజా మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోంది' అని తెలిపారు. అయితే గాజాను శాశ్వతంగా అట్టిపెట్టుకునే ఉద్దేశం తమకు లేదని, అక్కడ ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, సరైన రీతిలో పాలించగల అరబ్



దళాలకు పాలనా బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు.కాగా నెతన్యాహు వ్యాఖ్యలపై హమాస్ తీవ్రంగా స్పందించింది. చర్చల ప్రక్రియను దెబ్బతీసేందుకే ఇజ్రాయెల్ ప్రధాని ఈ ప్రకటన చేశారని, యుద్ధం వెనుక ఉన్న ఆయన నిజమైన ఉద్దేశాలు ఇప్పుడు బయటపడ్డాయని ఒక ప్రకటనలో ఆరోపించింది. మరోవైపు గాజాలో మానవతా సంక్షోభం కూడా రోజురోజుకు తీవ్రమవుతోంది. 2023 అక్టోబర్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 61,258 మంది పాలస్తీనియన్లు మరణించగా.. 1,52,045 మంది గాయపడినట్లు గాజా ఆరోగ్య అధికారులు గురువారం తెలిపారు.ఇజ్రాయెల్ దిగ్బంధనం కారణంగా గాజాలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో యూఏఈ, జోర్డాన్, జర్మనీ, బెల్జియం, ఫ్రాన్స్ దేశాలు బుధవారం 107 సహాయక ప్యాకేజీలను విమానాల ద్వారా గాజాలో జారవిడిచాయి. అయితే భూమార్గాల ద్వారా పెద్ద ఎత్తున సహాయాన్ని అనుమతిస్తే తప్ప, ఈ ఎయిర్‌డ్రాప్స్ వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని ఐక్యరాజ్యసమితి అధికారులు అంటున్నారు.మానవతా సాయం అందించేందుకు వీలుగా జూలై 27 నుంచి గాజాలోని జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సైనిక కార్యకలాపాలకు 'వ్యూహాత్మక విరామం' పాటిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. డేర్ అల్-బలా, అల్-మవాసి, గాజా సిటీ వంటి ప్రాంతాల్లో ఈ విరామాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపింది.

# బీసీలే బీ సీ ఉద్యమానికి మద్దతు ఇవ్వనప్పుడు పాల్గొననప్పుడు ఎలా సక్సెస్ అవుతుంది ?

**మూడు సంవత్సరాలుగా నిరంతరరాయంగా కొన్ని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి సంఘాలు పోరాటం చేస్తుంటే !**

ప్రజా స్వేచ్ఛ....
పిచ్చి నా జనం తమ పని తాము చేసుకుంటున్నారు బతుకుదెరువు గడుపుతున్నారు
సోమరితనం వలన ఈ బీ సీ ఉద్యమంలో హార్ట్ ఫుల్ గా చేరి పని చేసిన వ్యక్తులు లేనప్పుడు
ఇది టైంపాస్ కు వాట్సప్ లలో విమర్శలు చేయడం కాదు
బీసీ ఉద్యమం అంటే !
బీసి కులాలకు సంబంధించిన అందరూ అందులో పాల్గొనాలి
అది జరగడం లేదు
ఉద్యమము మండల స్థాయి వరకు విస్తరించలేదు.
గ్రామస్థాయి వరకు అసలే విస్తరించలేదు
ఏదో కొంతమంది అసలు వాస్తవంగా చూస్తే 10% ఉద్యమకారులే !
ఈ ఉద్యమాన్ని నిర్వహించినారు.
90% మంది బీసీ కులాల వారు వాళ్లు విద్యావంతులైనప్పటికీ దరిద్రపు ఆలోచనలతో దూరంగా ఉండిపోయినారు.
నాకేంది
ఇది వస్తేంది రాకుంటే ఏంది ?
అనే భావనలతో చాలామంది బీ సీ ఉద్యమానికి దూరంగా ఉంటున్నారు.
ఇది తీరని ద్రోహం ఇది ఈ ద్రోహాన్ని వాళ్ళు తెలుసుకుంటలేరు ఇంకా వీళ్లకు జ్ఞానము ఎప్పుడు వస్తుంది ?
హార్ట్ ఫుల్ గా ఈ ఉద్యమంలో ఎప్పుడు పాల్గొంటారు ?ఈ 10 శాతం జరిగిన ఉద్యమానికి అయినా కూడా
రాష్ట్ర ప్రభుత్వం తరపున జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలోని అగ్రవర్ణ నాయకులందరూ కూడా ఢిల్లీకి వెళ్లి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.
అది పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు రెడ్డిలు రావులు అందరూ ఈ మూడు రోజులు ఢిల్లీ కార్యక్రమాల్లో పాల్గొన్నారుమరి బీసీలు ఒక్కొక్కరి దగ్గర కోట్ల రూపాయలు ఉన్నాయి.
వాడు ఒక ట్రైన్ బుక్ చేసి జనం ను తీసుకుపోయే పరిస్థితుల్లో ఉన్నాడు.కానీ వాని కడుపులో చల్ల కదలకుండా !
దోపిడీ చేస్తూఉన్న ఊరిలోనే ఇండ్లలోనే ఉండిపోయారు అగ్రవర్ణాల కంటే ఎక్కువ ఆలోచన దోపిడి విధానంలో మన బీసీలు ఉన్నారు.
78 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో బీసీ కులాల నుండి ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మినిస్టర్లుగా పనిచేసిన బీసీ కులాల వారు తమ స్వార్ధము తమ లాభము తమ కుటుంబాలు అభివృద్ధి మాత్రమే చూసుకున్నారు
ఇవాళ ఈ మూడు సంవత్సరాల నుండి బీసీ ఉద్యమము ఇంత విస్తృతంగా జరగడం అనేది ఇది ఏ పుణ్యపురుషుని ప్రభావం వలన జరిగినదో !ఒకరు 50 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్న అంటారు.
ఆయన మీద ఎన్నడూ ఏ కేసు లేదు అరెస్టు కాలేదు.కడుపులో చల్ల కదలకుండా డబ్బు సంపాదించుకున్నారు.మరొకరు 30 ఏళ్ల నుంచి చేస్తున్నాం అంటున్నారు.
వీళ్ళ ఉద్యమమంతా కేవలం అప్పుడో ఇప్పుడో ఒక పేపర్ స్టేట్మెంట్ ఇచ్చి మా సంఘం పనిచేస్తున్నది అని ప్రకటించుకోవడం జరుగుతున్నది. జనంలకు వెళ్లి వీళ్ళు పనిచేయడం లేదు.
గ్రామీణ స్థాయిలో బీసీ ఉద్యమాన్ని విస్తరింప చేయడం లేదు.మండల స్థాయిలో విస్తరించడం లేదు.
అసలు ఈ రాష్ట్ర సంఘాలకు 33 జిల్లాలలో జిల్లా కమిటీలే లేవు.ఏదన్నా పిలుపునిస్తే జిల్లాల స్థాయిలో కార్యక్రమాన్ని చేపట్టే బిసి నాయకులే లేరు !
ఇప్పటివరకు జరిగిన ఈ ఉద్యమం 10 శాతం మంది మాత్రమే ధైర్య సాహసాలతో ముందుకు వచ్చి ఉద్యమం నిర్వహించడం జరిగినది.
సరే ఈ స్థానిక సంస్థల్లో ఈ ఉద్యమం సక్సెస్ అవుతుందా కాదా అనే ఆలోచన పక్కన పెట్టి భవిష్యత్తులో 2028 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ పిచ్చి నా జనం వచ్చి రోడ్డెక్కి ఉద్యమించకపోతే !



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఈ అద్వాన్నమైన పరిస్థితి ఇంకా 80 ఏళ్లు అయినా గాని మారే అవకాశం లేదు.ఒక్కరోజు
వారానికి ఒక్కరోజు అయినా నువ్వు ఒక సమయం కేటాయించి ఉద్యమంలో పాల్గొనకపోతే !ఇక నువ్వు బీసీగా నువ్వు ఉండి లేనట్టే !
నీ బ్రతికే వృధా !బిసి రిజర్వేషన్ల వలన నీ పిల్లలు నీ మనవలు మనవరాలకు మంచి విద్య లభిస్తుంది మంచి చదువు లభిస్తుంది మంచి ఉద్యోగము లభిస్తుంది ఉద్యోగం చేసే వాళ్లకు ప్రమోషన్లు లభిస్తాయి రాజకీయంగా వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు పోటీ చేయడానికి అవకాశం దొరుకుతుంది ఇన్ని అవకాశాలను నువ్వు కాలేదనుకుంటూ సోమరితనంగా మీ ఇంట్లో ఉండి నువ్వు కాలు బయట పెట్టకుండా బ్రతికితే !నీ బ్రతుకే వృధా !ఇకనైనా మేలుకో !2028 వరకు నీ ఆశయం సాధించేవరకు నీవు ఉద్యమించటానికి ముందుకు రాగలవు.

## నాణ్యతతో కూడిన సేవలు అందిస్తేనే ఆర్థిక అభివృద్ధి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి





మేడిపల్లి, ప్రజా స్వేచ్ఛ
నాణ్యతతో కూడిన సేవలు అందిస్తేనే ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు అని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన "త్రిధ కిచెన్" ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిద కిచెన్ నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు, త్రిద కిచెన్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వినియోగదారులకు, సూచించారు, ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మీసాల కృష్ణ, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు." పేర్కొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలు





యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్వేచ్ఛ
చౌటుప్పల పట్టణ ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం రోజున మహిళా భక్తులచే సామూహిక వ్రతము, కుంకుమార్చన నిర్వహించడం జరిగినది శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 400 మంది మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతమును వేద పండితులు సుధాకర్ శర్మ గారి చేత నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఇంత పెద్ద ఎత్తున మహిళా భక్తులు దేవాలయానికి వచ్చి తమ సౌభాగ్యాన్ని కాపాడాలని భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన ప్రతి మహిళ కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ ధర్మకర్తలు సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పుంటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయలక్ష్మి చింతల కర్ణాశ్రీ, ఉప్పల కుసుమ వరలక్ష్మి వ్రత కార్యక్రమం సహకరించిన పూజా సామాగ్రి దాతలు గుర్రం విమల వెంకటేశం, మహిళా భక్తులకు వాటర్ బాటిల్స్ దాతలు.. ట్రినిటీ విద్యాలయాల యజమాన్యం కే వి బి కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల మరియు మహిళా భక్తులు లత, దేవరపల్లి కర్ణ, నిర్మల ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ, బద్దం స్వప్న, సాధన, సింగిరెడ్డి రజిత, విశ్వనాధుల ఝాన్సీ, బొబ్బిళ్ళ యశోద, వరగంటి మమత, బడుగు గౌరీశ్వరి, వీరమల్ల అశ్విని, చెరుకు జయలలిత, దాచేపల్లి లక్ష్మి, జెల్ల సుజాత, మన్నే శివరాణి, పెద్ది స్వాతి, లక్ష్మి, వనపర్తి పావని,బత్తుల లావణ్య, బాలగోని ప్రగతి, రాజపేట శ్రీలత ,గంజి అనసూయ, స్వాతి మరి దేవరాయ అర్చకులు రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తిరుగుబాట్లకు ప్రతీక -పండుగ సాయన్న

**-శంషాబాద్ బస్టాండ్‌లో ఘనంగా జయంతి వేడుకలు**
**-ప్రజా పాలనకు పునాదులు వేసిన బహుజన యోధుడికి ఘన నివాళి**



శంషాబాద్, ప్రజా స్వేచ్ఛ
నిజాం పాలనలో తెలుగు భూములపై చిగురించిన ప్రజా తిరుగుబాట్లకు ప్రతీకగా నిలిచిన మహానాయకుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు ఈరోజు శంషాబాద్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పండుగ సాయన్న జీవిత చరిత్రపై ప్రసంగించిన నాయకులు, ఆయనను కేవలం ధనవంతుల నుంచి దోచుకుని పేదలకు పంచే రాబిన్‌హుడ్‌గానే కాక, స్వతంత్ర పాలన కలల వీరుడిగా గుర్తించాలన్నారు.అతని జీవిత కాలం (1860–1900) నాటి తెలంగాణ భూస్వామ్య, అధికారి ఆధిపత్యానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా శాసన యుద్ధానికి నిదర్శనం అన్నారు. దేశముక్‌లు, పటేలు, కరణాలు వంటి ఆధిపత్య వర్గాలను ఎదిరించి, ప్రజల మద్దతుతో తనకు తానే పాలనా వ్యవస్థను నెలకొల్పే ప్రయత్నం చేసిన నాయకుడు పండుగ సాయన్న అని వారు పేర్కొన్నారు.అయితే ఆధిపత్య వర్గాల కుట్ర వల్ల, నిజాం అధికారుల చేతిలో సాయన్న మరణించాడని, ఇది చారిత్రకంగా తీవ్రంగా ఆవేదన కలిగించే అంశమని గుర్తుచేశారు. నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక గాయకులు 12 మెట్ల కిన్నెరపై పండుగ సాయన్న వీరగాథను పాడుతూ, ప్రజల హృదయాల్లో ఆయన్ని అజరామరంగా నిలుపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ నేతృత్వం వహించారు. ప్రధాన అతిథిగా రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బైరమణి మల్లేష్ ముదిరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాటకరి సిద్ధేశ్వర్ ముదిరాజ్, సిద్ధాంతి సంఘం అధ్యక్షుడు బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్, 17వ వార్డు కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.
ఇతరులు: మహేందర్, కుందేళ్ల బిక్షపతి, ఆనంద్, మురళి, రాము, బాబి, బండి రమేష్, జరుకుంది శంకర్, మాలి, రాజు సిద్ధులు, కన్నా, ఎయిర్‌పోర్ట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం ఏరియా హాస్పిటల్ ను తనిఖీ చేసిన

**-ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి**





రంపచోడవరం, ప్రజా స్వేచ్ఛ
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏరియా హాస్పిటల్ లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయనకు పలు ఫిర్యాదులు అందడంతో ప్రతి వార్డు తిరిగి రోగుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. గిరిజనులు వారి బంధువులు ఆయనతో మాట్లాడుతూ ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేవని, డాక్టర్లు లేరని మమ్మల్ని ఎవరూ పట్టించుకోవట్లేదు అని, మరుగుదొడ్లు దుర్భరంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.గైనకాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్, అందుబాటులో లేరని, రేడియాలజిస్ట్, స్కానింగ్ సెంటర్ సిబ్బంది లేకపోవడంతో మెరుగైన వైద్యం అందక, పురిటి నొప్పులతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న గిరిజనలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వైద్యుల నియమకాలు చేయాలని, అంబులెన్స్ సదుపాయాలు కల్పించాలని, హాస్పటల్ లీకేజీ మరమ్మతులు వెంటనే చేయించాలని, రోగులు ఇబ్బంది పడకుండా పలు సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గురువారం జరిగిన రోగి మరణంపై ఎంక్వయిరీ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బొజ్జి రెడ్డి అన్నారు.
బొజ్జి రెడ్డి తో పాటు హాస్పిటల్ సూపర్డెంట్ డా. శేషారెడ్డి తదితరులు ఉన్నారు.

## రక్షాబంధన్ పండుగ స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థలలో ముందస్తుగా ఈరోజు అనగా








గోదావరిఖని న్యూస్ ) ప్రజా స్వేచ్ఛ
రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని స్థానిక కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లిలో నిర్వహించడం జరిగినది. ముందుగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి వారి సమక్షంలో విద్యార్థులే స్వయంగా రాఖీని తయారు చేయడము జరిగినది. విద్యార్థులు ఒకరినొకరు నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అనే నినాదంతో ప్రారంభించి రాఖీ లను సోదర సోదరీ భావంతో కట్టుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉల్లాసంగా ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగినది

# ప్రతీ చుక్క వరద మూసీకి చేరాలి

- భారీ వర్షాలనూ తట్టుకునేలా వ్యవస్థల ప్రక్షాళన, ప్రత్యేక ప్రణాళికలు
- హైదరాబాద్‌లో వరద నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి
- తాగునీటితోపాటు డ్రయినేజీ, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ఆదేశాలు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

హైదరాబాద్ మహానగరంలో రాబోయే వందేండ్లపాటు వరద నీటి సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనమే ప్రత్యామ్నాయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. సంబంధిత ప్రాజెక్టును వరద నీటి నిర్వహణకు వీలుగా డిజైన్ చేయాలని, ఆ దిశగా పనులు చేపట్టాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. నగరంలో ఎంతటి భారీ వర్షాలు కురిసినా తట్టుకునేందుకు వీలుగా వ్యవస్థలన్నింటినీ ప్రక్షాళన చేయాలని సూచించారు. వరద నీటి ప్రవాహనికి ఉన్న అడ్డంకులను అధిగమించటంతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేందుకు వీలుగా పనులను చేపట్టాలని కోరారు. వర్షాలతో నగరం అతలాకుతలం కాకుండా, జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండాలంటే.. శాశ్వత అభివృద్ధి పనులను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరముందని తెలిపారు. తాగునీరు, వరద నీరు, డ్రైనేజీలు, ట్రాఫిక్ వ్యవస్థలకు సంబంధించి మరో వందేళ్ల అవసరాలను అంచనా వేసుకుని కొత్త ప్రణాళికలను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు.

ఢిల్లీ నుంచి శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి గురువారం రాత్రి హైదరాబాద్‌లో కురిసిన వర్షం, తలెత్తిన ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను ఆయన ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకున్నారు. గురువారం రాత్రి నగరంలో అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ట్రాఫిక్ స్థంభించటంతోపాటు లోతట్టు ప్రాంతాల్లో వరద నీటితో ముంపు పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి.

భారీ వర్షం ఒకేసారి కురవటంతో విపత్కర పరిస్థితులు తలెత్తుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ వర్షం పడటంతో జనజీవనం అస్తవ్యస్తమవు తోంది. సాధారణంగా మూడు నాలుగు నెలల్లో కురిసే వర్షపాతం మొత్తం ఒకే రోజున కుమ్మరించటంతో నగరం అతలాకుతలమవుతోందని సీఎంకు అధికారులు వివరించారు. వాతావరణ మార్పులే అందుకు ప్రధాన కారణమని, అందుకు తగినట్టుగా నగరంలో అన్ని వ్యవస్థలను ఆధునీకరిం చాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో ఇప్పుడున్న రోడ్లు, డ్రైనేజీలు అయిదు సెంటీమీటర్ల వర్షం పడ్డా తట్టుకునే పరిస్థితి లేదని తెలిపారు. కానీ ఒక్కోసారి 20 సెంటీమీటర్ల వర్షం నమోదవు తోందని అన్నారు. హైదరాబాద్‌లో గురువారం కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 15 సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది. జూన్ నుంచి ఇప్పటివరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో సాధారణంతో పోలిస్తే 16 శాతం వర్షపాతం ఎక్కువగా నమో దైంది. అందుకే వాతావరణ మార్పులు, భారీ వర్షాల తో తలెత్తే ఈ విపత్కర పరిస్థితులను అధిగమించేం దుకు విపత్తుల నివారణ, నిర్వహణ ప్రణాళికను సమర్థవంతంగా అనుసరించాలని సీఎం ఆదేశించారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహా సభలను జయప్రదం చేయండి

### జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ



**ప్రజా స్వేచ్ఛ -శేరిలింగంపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ గాజులరామారంలో జరుగు మహాసభల గోడపత్రికను ఈరోజు శేర్లింగంపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేసిన జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ భారతదేశా స్వాతంత్రం ఉద్యమంలో నేటి తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారు ప్రజా సమస్యలు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది.దేశంలోనే 100 సంవత్సరాల నిండిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఒకటేతెలంగాణ లో నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీ సిపిఐ వందల ఎకరాలు భూములు పంచి తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేయుట కొరకుకమ్యూనిస్టులు ఎంతో క్రియాశీలమైన పోరాటాలు నిర్వహించినారు దాని ఫలితమే ఈరోజు తెలంగాణ ప్రాంతం భారత దేశంలో విలీనమైనది తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు.రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయాలుచేయబోతోంది రాష్ట్ర ప్రజలకు కావలసిన హక్కుల కోసం వాటి పరిష్కార కోసం ఉద్యమ ప్రణాళిక చేయబోతుంది ఈ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కె చందు యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం సహాయ కార్యదర్శి కే.సుధాకర్ మండల నాయకులు తుపాకుల రాములు ఎస్ నారాయణ సురేష్ ముదిరాజ్. రఘు భాస్కర్ ఎం వెంకటేష్ కే కాసిం మహిళా కామ్రేడ్ సురేఖ ఏఐఎస్ఎఫ్ నాయకులు నితీష్ తేజ దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి

### -పాల్గొన్న టి.సాయి చరణ్ రెడ్డి, ఎం.రవి నాయక్.



**ప్రజా స్వేచ్ఛ ఘనపూర్ /వనపర్తిజిల్లా ప్రతినిధి**

వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపుర్ మండలం, అలమాయి పల్లి గ్రామం, అలమాయి పల్లి కు చెందిన మొల్గరా రవి s/o బాలస్వామి, మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.1,50,000 విలువగల ఎల్ ఓ సి నీ, బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు టి.మేఘారెడ్డి నీ,ఎల్ ఓ సి మంజూరు చేయాలని కోరగా, అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం తరఫున 1లక్షా 50వేల రూపాయల విలువగల ఎల్ ఓ సి నీ, మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు.తమ వైద్య సేవ కోసం ఎల్ ఓ సి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి, దిశా కమిటీ నెంబర్ మూడవత్ రవి నాయక్,నర్సిములు,హరీశ్, చెన్నయ్య బాధిత కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని ఆహ్లాదకరంగా, ప్రణాళిక బద్ధంగా గడపాలి

-పదవి విరమణ పొందిన స్కూల్ టీచర్ రమాదేవి రమాకాంత్

-డాక్టర్.జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంగం ఉపాధ్యక్షులు



**ప్రజా స్వేచ్ఛ గోపాల్ పేట వనపర్తి జిల్లా ప్రతినిధి**

గోపాల్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు,స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం బోధించబడి రమాదేవి రమాకాంత్ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం శుక్రవారం రోజు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘంఉపాధ్యక్షులుడాక్టర్.జి.చిన్నారెడ్డి హాజరైనారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరమాదేవి రమాకాంత్ దంపతులు వనపర్తి లో చాలా సంవత్సరాల నుండి ఉపాధ్యాయు వృత్తిలో పనిచేసి, ఉద్యోగ విరమణ ఈ నెలలో పొందుతున్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్ప నైనది.విద్యార్థులకు జీవితాలను బాగు చేసే గొప్ప అవకాశం ఇది కలదని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడిలో చదివి విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాలు,ఉచిత ఏకరూపదృస్తులు, ఉపకారవేతనములు పాఠశాల మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,విద్యాశాఖ మంత్రిగా కూడా ఉండడం చేత పలు రకాల అభివృద్ధి పనులు తెలంగాణ రాష్ట్రంలో ఉండే,ప్రభుత్వ బడులకు అందుతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా ఏజీ ఆఫీస్ హైదరాబాదు నుండి మంజూరై వచ్చిన పెన్షన్,గ్రాట్యుటీ, కమ్యూటేషన్,పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టిజిఓ అధ్యక్షులు సూగూరు వరప్రసాదరావు ని పెన్షన్ పత్రాన్ని మంజూరు చేయించి, అందజేయుటకు కృషి చేసినందుకు అభినందించడం జరిగింది.పదవి విరమణ పొందిన అనంతరం,ప్రజాసేవ అంకితం కావాలని,తమ యొక్క అమూల్యమైనసలహాలు, సూచనలు, ప్రభుత్వానికిసూచించాలని, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుడాక్టర్.జి.చిన్నారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్,బాలికల ఉన్నత పాఠశాల గోపాల్ పేట ప్రధానోపాధ్యాయురాలు విజయ,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ దేవా రెడ్డి,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు రమాదేవి రమాకాంత్ బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు

# ముదిరాజ్ సంఘానికి ఎల్లప్పుడు తోడుగా ఉంటా

### అధ్యక్షులు సాయి నందన్ ముదిరాజ్



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి )**

ముదిరాజ్ సంఘం సభ్యులు సాయి నందన్ ముదిరాజ్ చేసే పనులను మెచ్చి అతన్ని తలారి రవి ముదిరాజ్ శాలువాతో సత్కరించడం జరిగింది. పాపి రెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘం యొక్క ఆశయాల గురించి సంఘం యొక్క లక్షయాలు గురించి వివరించి చెప్పి పండుగ సాయన్న గురించి అద్భుతంగా వర్ణించినందు తలారి రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది సంగం యొక్క హఠాత్ మరణాలు వచ్చినప్పుడు సంఘం నుంచి వారికి తోచిన విధంగా సహాయం చేస్తున్నాము ప్రతి ఒక్కరికి సంఘం తరఫున మద్దతు ఉంటుందని సాయి నందన్ ముదిరాజ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజా స్వేచ్ఛ**

అడ్డాకుల/వనపర్తి జిల్లా ప్రతినిధి

అడ్డాకుల మండల పరిధిలోని, జాతీయ రహదారి స్నేహ చికెన్ పరిశ్రమ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. అడ్డాకుల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తేదీ 7/ 8/ 2025 రాత్రి 10 గంటల సమయంలో వనపర్తి నుంచి అడ్డాకుల వైపు అతను నడుచుకుంటూ వెళు తుండగా కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ లో తీసుకెళ్తుండగా అప్పటికే మృతి చెందాడు. అతని వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉండవచ్చు.. అతను తెల్ల చెక్స్ అంగీ, బ్లూ జీన్స్ పాయింట్ ధరించాడు. ఎవరైనా తెలిసిన వారు, బంధువులు, చనిపోయిన వ్యక్తిని గుర్తించిన ఎడల, డెడ్ బాడీ మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో కలదు. ఆచూకీ తెలిసిన వారు అడ్డాకుల పోలీస్ స్టేషన్ లో సంప్రదించగలరని అడ్డాకుల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ (87126 59353)తెలిపారు.

# బిజినెస్

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు.. 80 వేల మార్క్ దిగువకు సెన్సెక్స్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన టారిఫ్‌ల భయాల నేపథ్యంలో భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం కుప్పకూలాయి. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఫలితంగా సెన్సెక్స్ 80 వేల మార్క్ దిగువకు పడిపోయింది. మూడు నెలల కనిష్ఠ స్థాయికి చేరింది. దాంతో మదుపరులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది.భారత్ నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలను 50 శాతానికి పెంచామని, రష్యా నుంచి చమురు దిగుమతిని కొనసాగిస్తే ఈ టారిఫ్‌లను మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన దేశీయ మార్కెట్లలో తీవ్ర ఆందోళనకు దారితీసింది. దీనికితోడు విదేశీ సంస్థాగత మదుపరులు నిరంతరాయంగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో పతనం మరింత తీవ్రమైంది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 765.47 పాయింట్లు నష్టపోయి 79,857.79 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 79,775 పాయింట్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 232 పాయింట్లు కోల్పోయి 24,363.30 వద్ద ముగిసింది. రియల్టీ, మెటల్, ఆటో, ఐటీ, బ్యాంకింగ్ షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. సెన్సెక్స్ బాస్కెట్‌లో భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి ప్రధాన షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎన్‌టీపీసీ, టైటాన్ లాంటి కొన్ని షేర్లు మాత్రమే లాభపడ్డాయి. కాగా వరుసగా ఆరో వారంలోనూ మార్కెట్లు నష్టాలతోనే ముగియడం గమనార్హం.

## ఆల్‌టైం గరిష్ఠానికి పసిడి ధరలు.. ఎంతకు చేరుకున్నాయంటే..

దేశంలో పసిడి ధరలు ఆల్ టైం గరిష్టానికి చేరుకుని మరోసారి షాక్ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 8, 2025 ఉదయం 6:10 గంటల సమయానికి బంగారం ధరలు సరికొత్త స్థాయికి చేరాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,02,560కి చేరగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 94,010కి చేరుకుంది.

ఇదే సమయంలో వెండి ధరలు కూడా పెరిగాయి . కిలో వెండి ధర రూ. 1,17,100 స్థాయిలో ఉంది. ఈ ధరల పెరుగుదల దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో కొనసాగుతోంది. స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, మార్కెట్ డిమాండ్ ఆధారంగా ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి.



**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్: 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,02,560.. 22 క్యారెట్ల బంగారం రూ. 94,010, వెండి (1 కిలో) రూ. 1,27,100.

ఢిల్లీ: 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,710.. 22 క్యారెట్ల పసిడి రూ. 94,160, వెండి రూ. 1,17,100.

చెన్నై: 24 క్యారెట్ల గోల్డ్ రూ. 1,02,560.. 22 క్యారెట్ల బంగారం రూ. 94,010, వెండి రూ. 1,27,100.

ముంబై: 24 క్యారెట్ల పసిడి రూ.1,02,560, 22 క్యారెట్ల గోల్డ్ రూ. 94,010, వెండి రూ. 1,17,100.

బెంగళూరు: 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,560, 22 క్యారెట్ల పసిడి రూ.94,010, వెండి రూ. 1,17,100.

బంగారం, వెండి ధరల ప్రధాన పెరుగుదలకు కారణాలు

బంగారం, వెండి ధరలు మళ్లీ పెరగడానికి అనేక అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. ప్రధానంగా అమెరికా–చైనా మధ్య వాణిజ్య అంశాలు తీవ్రతరం కావడం, అమెరికా డాలర్ విలువ క్షీణించడం ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్ ప్లాన్లు, అమెరికా అప్పులు 36 ట్రిలియన్ డాలర్లకు చేరడం వంటి అంశాలు పెట్టుబడిదారులను బంగారం, వెండి వంటి సురక్షిత ఆస్తుల వైపు మొగ్గేలా చేశాయి. దేశంలో దిగుమతి సుంకాలు, స్థానిక మార్కెట్ డిమాండ్ కూడా ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి.

## ఎస్‌బిఐ ఫలితాలు భళా

**క్యూ1లో రూ. 19,160 కోట్ల లాభాలు**

**పెరిగిన నికర వడ్డీ ఆదాయం**

**న్యూఢిల్లీ**

దేశంలోనే అతి పెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక పలితాలను ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం 2025– 26 జూన్ పీఏటీఏ ముగిసిన మొదటి త్రైమాసికం ( క్యూ1) మొండి బాకీలను కట్టడి లో ఉంచడం తో పాటు వడ్డీ ఆదాయం పెరగడం బ్యాంకు మెరుగైన ఆర్థిక ఫలితాలకు ప్రధాన మద్దతును ఇచ్చాయి. ఈ నేపథ్యంలో గడిచిన త్రైమాసికంలో ఆ బ్యాంకు నికర లాభాలు 12.4 శాతం పెరిగి రూ. 19,160.44 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 17,035.16 కోట్ల లాబాలు ఆర్జించది. మార్కెట్ అంచనాలైన రూ. 17,095 కోట్లను అధిగమించింది.

**గడిచిన క్యూ1లో**



నికర వడ్డీ ఆదాయం 0.1 శాతం శాతం తగ్గి రూ. 41,072 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 41,126 కోట్లుగా ఉంది. వడ్డీ ఆదాయం 5.8 శాతం పెరిగి రూ. 1,17,996 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 1,11,526 కోట్ల వడ్డీ ఆదాయం చోటు చేసుకుంది. గడిచిన క్యూ1 లో ఇతర ఆదాయం 55.4 శాతం గణనీయంగా పెరిగి రూ. 17,345 కోట్లకు చేరింది. గత ఏడాది ఇది రూ. 11,162 కోట్లుగా ఉంది. స్థూల నిరర్ధక ఆస్తుల 1.83 శాతంగా, నికర నిరర్ధకఆస్తులు 0.47 శాతంగా ఉన్నాయి. రుణాల జారీ 11.8 శాతం పెరిగి రూ. 41.91 లక్షల కోట్లకు, డిపాజిట్లు 8.7 శాతం పెరిగి రూ. 53.28 లక్షల కోట్లకు చేరాయి.

## సిరాజ్‌కు షాకిచ్చిన సచిన్.. ‘బాల్ ఆఫ్ ది సిరీస్’ ఘనుడు ఎవరంటే..!


అండరన్స్ టెండూల్కర్ ట్రోఫీలో నిప్పులు చెరిగిన మహ్మద్ సిరాజ్ మాజీ ఆటగాడు సచిన్ టెండూల్కర్ షాకిచ్చాడు. మియా భాయ్‌కు తగిన గుర్తింపు రాలేదని అభిప్రాయపడిన సచిన్.. భారత జట్టు చరిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన అతడిని కాదని ఆకాశ్ దీప్ ను ఎంచుకున్నాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో ‘బాల్ ఆఫ్ ది సిరీస్’ గా ఆకాశ్‌కే ఓటేశాడు మాస్టర్ బ్లాస్టర్. జో రూట్‌ను బౌల్డ్ చేసిన బంతినే మాస్టర్ బ్లాస్టర్ బాల్ ఆఫ్ ది సిరీస్ అని చెప్పాడు. అలా అని సిరాజ్‌ను ప్రతిభను తాను తక్కువ చేయడం లేదని సచిన్ తాజాగా ఒక వీడియోలో వెల్లడించాడు.బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో గిల్ సేన సూపర్ విక్టరీతో సిరీస్ సమం చేసింది. ఆ మ్యాచ్‌లో ఆకాశ్ దీప్ క్రీజులో పాతుకుపోయిన జో రూట్‌ను అద్భుతమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆకాశ్ సంధించిన ఆ బంతినే సచిన్ బాల్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపిక చేశాడు. ‘నా దృష్టిలో జో రూట్‌ను బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ బంతి అద్భుతం. అతడి వికెట్ తీయడం మ్యాచ్ ఫలితాన్నే మార్చేసింది. ఆకాశ్




విసిరిన బంతిని కాస్త ఆలస్యంగా ఆడాడు రూట్. భీకర ఫామ్‌తో పాటు టన్నుల కొద్దీ పరుగులు బాదిన రూట్‌ను ఔట్ చేయడం ద్వారా భారత జట్టు విజయావకాశాలు పెరిగాయి. అందుకే.. ఆ బంతిని బాల్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంచుకున్నా’ అని సచిన్ వివరించాడు.ఓవల్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లతో ‘మ్యాచ్ విన్నర్’గా నిలిచిన సిరాజ్‌ను ఆకాశానికెత్తేశాడు. ‘ఐదు టెస్టుల సిరీస్‌లో సిరాజ్ ప్రదర్శన నమ్మశక్యం అనిపించలేదు. చాలా గొప్పగా బౌలింగ్ చేశాడు. అతడి ఆటిట్యూడ్ నాకెంతో నచ్చింది. అతడి పాదాలలో ఉన్న లయ, వేగం చాలా నచ్చాయి. నిలకడగా లైన్ అండ్ లెంగ్త్‌తో ఆఖరి రోజు సిరాజ్ సూపర్ స్పెల్ వేశాడు. సిరీస్‌లో అప్పటికే 1,000కి పైగా బంతులు వేసిన అతడు.. ఐదో రోజు కూడా గంటకు 145 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేశాడని కామెంటేటర్లు చెప్పగా విన్నాను. అతడి ధైర్యం, జట్టును గెలిపించాలనే అతడి కసి అద్భుతం.జట్టుకు అవసరమైన ప్రతిసారి సిరాజ్ నేనున్నానంటూ ముందుకొస్తాడు. కీలక సమయాల్లో వికెట్లు తీస్తూ కెప్టెన్ బౌలర్ అనిపించుకుంటాడు. గతంలో చేసినట్టే ఈ సిరీస్‌లోనూ ఈ పేస్ గన్ తన సత్తా చాటాడు. సిరీస్‌లో అతడు తీసిన వికెట్లే అందుకు నిదర్శనం. ఎంతో ప్రతిభ ఉన్నా సరే సిరాజ్‌కు మాత్రం తగినంత గుర్తింపు రాలేదు అని టెండూల్కర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

## లండన్‌లో ఐపీఎల్ కోచ్‌తో.. ‘వన్డేలకు సై’ అంటున్న కోహ్లీ

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మళ్లీ బ్యాట్ అందుకున్నాడు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కు తొలి ట్రోఫీ అందించిన విరాట్.. ఇక టీమిండియా జెర్సీలో చెలరేగిపోయేందుకు సిద్ధమవుతున్నాడు. టీ20లకు.. ఈమధ్యే టెస్టులకు వీడ్కోలు పలికిన కింగ్ పరిమిత ఓవర్ల ఫార్మాట్ కోసం ప్రాక్టీస్ మొదలెట్టాడు. లండన్‌లో ఉంటున్న అతడు.. అక్కడే ఐపీఎల్ కోచ్‌తో కలిసి బ్యాటింగ్ సాధనకు ఉపక్రమించాడు. శుక్రవారం కోహ్లీ కోచ్‌తో దిగిన ఫొటో పెట్టాడు.తన ఆటతో కోట్లాదిమందిని అభిమనులుగా మార్చుకున్న కోహ్లీ మళ్లీ మైదానంలోకి దిగేందుకు ఎదురుచూస్తున్నాడు. వన్డే స్క్వాడ్‌లో చోటు సంపాదించాలనే లక్ష్యంతో ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కు అసిస్టెంట్ కోచ్‌గా పనిచేస్తున్న నయీం అమిన్ సాయం తీసుకుంటున్నాడు కోహ్లీ. నెరిసిన




గడ్డం, బూడిద రంగు టీషర్ట్, బ్లూ షార్ట్‌తో విరాట్.. నవ్వులూ చిందిస్తూ దిగిన ఫొటోను అభిమానులతో పంచుకున్నాడు. బ్యాటింగ్ సలహాలు ఇస్తున్నందుకు బ్రదర్ నీకు ధన్యవాదాలు. నిన్ను కలవడం ఎల్లప్పుడూ గొప్పగా ఉంటుంది’ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో రాసుకొచ్చాడీ రన్ మెషీన్. లండన్‌లోనే నెట్స్ ప్రాక్టీస్ షురూ చేసిన విరాట్.. నయీం పర్యవేక్షణలో మునపటి లయను అందుకునేందుకు కఠోర సాధన చేయనున్నాడు.


**ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన వేళ జట్టు సభ్యులతో కోహ్లీ సంబురం**

ఐపీఎల్ 18వ సీజన్‌తో తన ట్రోఫీ కలను సాకారం చేసుకున్న విరాట్ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ తనకెంతో ఇష్టమైన టెస్టులకు గుడ్ బై చెప్పాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందే రిటైర్మెంట్ బాంబ్ పేల్చిన అతడు.. వన్డేల్లో తళుక్కుమనేందుకు కాచుకొని ఉన్నాడు. అక్టోబర్‌లో భారత జట్టు మూడు వన్డేల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటన కు వెళ్లనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకూ జరుగబోయే ఈ సిరీస్‌పై కన్నేసిన కోహ్లీ ఫామ్ చాటుకునేందుకు తహ తహ లాడుతున్నాడు.

# స్పోర్ట్స్

## ఐదింటిలో ఒక్కటే భేష్.. ఆ నాలుగు అంతంత మాత్రమేనట..!

ఈమధ్యే ముగిసిన అండరన్స్ – టెండూల్కర్ ట్రోఫీలో వికెట్ బ్యాటర్లకే అనుకూలించడం గమనించాం. ‘బజ్ బాల్’ ఆటకు తగ్గట్టు బ్యాటర్లకు ఉపకరించే పిచ్‌లు రూపొందించడం చూసి క్యూరేటర్స్‌పై మండిపడ్డారు మాజీ ఆటగాళ్లు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ మండలి సైతం ఐదు టెస్టులు జరిగిన పిచ్‌లకు రేటింగ్స్ ఇచ్చింది. ఇందులో ఒకే ఒకటి బాగుందని తెలిపింది. భారత్, ఇంగ్లండ్ జట్లు తొలి టెస్టు ఆడిన లీడ్స్ వికెట్ మాత్రమే ‘చాలా బెస్ట్’ అని ఐసీసీ వెల్లడించింది. మిగతా నాలుగు పిచ్‌లు పర్లేదని రేటింగ్స్ ఇచ్చింది.అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీకి వేదికైన ఐదు పిచ్‌లకు శుక్రవారం ఐసీసీ రేటింగ్స్ ప్రకటించింది. లీడ్స్‌లోని హెడింగ్లేలో జరిగిన తొలి టెస్టు వికెట్ చాలా బాగుందని, ఔట్ ఫీల్డ్ కూడా చక్కగా ఉందని ఐసీసీ తెలిపింది. బర్మింగ్‌హమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని, ఔట్‌ఫీల్డ్ చాలా బెటర్‌గా ఉందని చెప్పింది. లార్డ్స్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని చెప్పిన ఐసీసీ ఔట్‌ఫీల్డ్‌కు ‘వెరీ గుడ్’ రేటింగ్ ఇచ్చింది. మాంచెస్టర్ పిచ్‌కు కూడా పర్లేదని.. ఔట్‌ఫీల్డ్ కూడా బాగుందని తెలిపింది ఐసీసీ. చివరిదైన ఓవల్ వికెట్‌కు మాత్రం ఐసీసీ ఇంకా రేటింగ్స్ ఇవ్వాల్సి ఉంది.




**ఆరు నుంచి నాలుగుకు**

ఐసీసీ 2023 వరకూ పిచ్‌లకు ఆరు విధాల రేటింగ్స్ ఇచ్చేది. ‘చాలా బాగుంది’, ‘బాగుంది’, ‘సాధారణం’, ‘సాధారణం కంటే తక్కువ’, ‘అధ్వానం’, ‘అసలెంత మాత్రం పనికిరాదు’.. అని రేటింగ్స్ ఇస్తూ ఉండేది. అయితే.. రెండేళ్ల నుంచి ‘చాలా బాగుంది’, ‘సంతృప్తికరంగా ఉంది’, ‘సంతృప్తికరంగా లేదు’, ‘ఆటకు పనికి రాదు’ అని నాలుగు రకాల రేటింగ్స్‌ను ప్రకటిస్తోంది.

**2–2తో సిరీస్ సమం**

బ్యాటింగ్ ఫ్రెండ్లీ పిచ్‌లు రూపొందించడం ఇంగ్లండ్ బోర్డుకు పరిపాటి. భారత జట్టును కూడా ఇలానే దెబ్బతీయాలనుకున్నారు ఇంగ్లండ్ క్యూరేటర్లు. చివరిదైన ఓవల్ టెస్టుకు మాత్రం పచ్చికతో కూడిన బౌన్సీ పిచ్ రూపొందించారు. కానీ, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా సంచలన ఆటతో సిరీస్ సమం చేసింది. ఇంగ్లీష్ ఆటగాళ్లకు దీటుగా ఆడుతూ భారత క్రికెటర్లు సైతం శతకాల మోత మోగించారు.నిర్ణయాత్మక ఓవల్ టెస్టులో సిరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దాంతో, తొలిసారి ఇరుదేశాల దిగ్గజాల పేరుతో నిర్వహించిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని 2–2తో సిరీస్ పంచుకున్నాయి భారత్, ఇంగ్లండ్.




## ‘ది ప్యారడైజ్’ నుంచి నాని ఫస్ట్ లుక్ రిలీజ్


హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ నాని ఫస్ట్ లుక్‌తో పాటు సినిమాలో నాని పాత్రను రివీల్ చేశారు మేకర్స్. ఈ మూవీలో నాని జడల్ అనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం రాసుకోచ్చింది. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

## వయ్యారాలతో వల వేస్తున్న విశ్వంభర బ్యూటీ..

ఆషికా రంగనాథ్.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన హీరోయిన్. చేసింది తక్కువ సినిమాలే అయినా అందం, అభినయంతో కట్టిపడేసింది. అలాగే ఈ అమ్మడి నటనకు మంచి మార్కులు పడ్డాయి. నటించిన రెండు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ ఆఫర్స్ రావడం లేదు.స్లో అండ్ స్టడీగా సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది ఈ బ్యూటీ. అందరిలా యంగ్ హీరోల పక్కనే కాదు.. సీనియర్ హీరోల సరసన కూడా నటిస్తుంది. నాగార్జున నటించిన నా సామీ రంగ సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ. 1996లో కర్ణాటకలో పుట్టిన ఆషికా.. కన్నడ సినీరంగంలోకి అడుగుపెట్టింది. కాలేజీ రోజుల్లోనే మిస్ ఫ్రెష్ ఫేస్ పోటీల్లో పాల్గొ రన్నరప్ గా నిలిచింది. అదే పోటీలో ఆమెను చూసిన దర్శకుడు మహేష్ బాబు సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది ఈ భామ. క్రేజీ బాయ్ సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాకే ఉత్తమ నటిగా సైమా అవార్డ్ అందుకుంది. కన్నడలో వరుస ఆఫర్స్ అందుకుని స్టార్ స్టేటస్ అందుకుంది. కానీ తెలుగులోఈ బ్యూటీకి ఆఫర్స్ రావడం లేదు. ప్రస్తుతం మెగాస్టార్ విశ్వంభర సినిమాలో నటిస్తుంది ఈ చిన్నది. అయితే సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఈ అమ్మడు.. ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం అందాలతో గత్తరలేపుతోంది. గ్లామర్ లుక్ ఫోటోస్ షేర్ చేస్తూ ఫాలోయింగ్ పెంచుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు.



## అలాంటి సీన్ చేసి ఇంటికెళ్లి ఏడ్చా..



దర్శకుడు తేజ సినిమాలతో చాలా మంది ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. అలా వచ్చిన వారిలో సదా ఒకరు. తేజ దర్శకత్వంలో వచ్చిన జయం సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. నితిన్ హీరోగా నటించిన జయం సినిమాలో హీరోయిన్ గా సదా నటించాగా విలన్ గా గోపీచంద్ నటించాడు. ఇక ఈ సినిమాలో నటించిన అందరికి క్రేజ్ వచ్చింది. ఆతర్వాత నితిన్, సదా, గోపిచంద్ వరుస సినిమాలతో బిజీగా మారిపోయారు. సదా టాలీవుడ్ లో చాలా సినిమాల్లో నటించింది. స్టార్ హీరోలతో కూడా ఈ అమ్మడు జతకట్టింది. అలాగే తమిళ్ లోనూ సినిమాలు చేసింది. శంకర్ దర్శకత్వంలో చియాన్ విక్రమ్ నటించిన అపరిచితుడు సినిమాలో నటించింది. తెలుగు, తమిళ్ భాషల్లో విడుదలైన ఈ సినిమా ఘనవిజయాన్ని అందుకుంది. ఇదిలా ఉంటే ఆతర్వాత సదాకు అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. తెలుగు లోనే కాదు తమిళ్ లోనూ మెల్లగా ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి.ఇదిలా ఉంటే సదా జయం సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. జయం సినిమాలో ఓ సన్నివేశంలో నటించడానికి చాలా ఇబ్బంది పడ్డానని ఇంటికెళ్లి మరీ ఏడ్చాను.. ఇప్పటికి కూడా ఆ సీన్ ఎందుకు చేశానా అని చాలా బాధపడ్డాను అని తెలిపింది. జయం సినిమాలో విలన్ గోపీచంద్ కూడా సదాను ప్రేమిస్తాడు. అయితే సదా ప్రేమించిన నితిన్ ముందు ఆమె బుగ్గపై నాలుకతో నాకుతాడు. ఈ సన్నివేశం చేసేటప్పుడు చాలా ఇబ్బందిపడ్డాను అని సదా తెలిపింది.

## కుర్రాళ్ళ గుండెల్ని కొల్లగొడుతున్న కొత్త భామ..

### శివాని నాగరం లేటెస్ట్ పిక్స్



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు.మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ.ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది.ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. హీరోయిన్ అవుతా అని అస్సలు అనుకోలేదని తెలిపింది శివాని నాగరం. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ప్రస్తుతం ఈ బ్యూటీ లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.




## రాఘవా లారెన్స్ ‘బుల్లెట్టు బండి’ టీజర్ విడుదల

రాఘవా లారెన్స్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘బుల్లెట్టు బండి’ . ఈ సినిమాకు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రంతో లారెన్స్ సోదరుడు ఎల్విన్ వెండితెరకి పరిచయం అవుతున్నాడు. నేడు వరలక్ష్మి వ్రతం సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసి చిత్రయూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపాడు అక్కినేని నాగ చైతన్య. ఈ సినిమాలో లారెన్స్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు సామ్ సిఎస్ సంగీతం అందిస్తుండగా.. కథిరేశన్ ఈ చిత్రాన్ని ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. తెలుగులో పాటు తమిళంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. సునీల్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492